## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### యువతతో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, నవంబర్ 24 : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవడమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని.. ఆర్థికాభివృద్ధి సాధించాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని ఆదయ్యనగర్ క్రీడా మైదానంలో సనత్‌నగర్ నియోజకవర్గంలోని యూత్‌తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్షలాది మంది యువతకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని చెప్పారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, తదితరు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన.. ఆశీర్వదించండి

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్ గౌడ్



అత్తాపూర్ రోడ్‌షోలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

అత్తాపూర్, నవంబర్ 24 : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా మరోసారి గెలుపొందడం ఖాయమని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అత్తాపూర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కేవలం ఎన్నికలప్పుడే ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మిద్దెల సురేందర్‌రెడ్డి, వనం శ్రీరామ్‌రెడ్డి, చెరుకు అమరేందర్, మిద్దెల సురేశ్‌రెడ్డి, పీఎం.ప్రశాంత్‌రెడ్డి, శేఖర్, శంకర్, అర్జున్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సతీశ్, శివారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేశ్, కృష్ణ, శ్రీపాల్‌గౌడ్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. హైదర్‌గూడలో నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి, చిన్న, రవీందర్ గౌడ్, కార్తీక్, అజయ్, ప్రీతమ్, సాబాద్ ఆనంద్, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అంకిరెడ్డిపల్లి, కీసర గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం

### ఏ ముఖం పెట్టుకొని..

# కాంగ్రెసోళ్లు ఓట్లు అడుగుతున్నరు





కీసరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి, ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

కీసర, నవంబర్ 24 : మీ ప్రాంతాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని, మళ్లీ ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి, కీసర గ్రామాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంకనే మన ప్రాంతం అన్ని రంగాల్లో అగ్రగామీగా మారిందని, మన సీఎం కేసీఆర్ అర్హులైన అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి సక్సెస్ అయ్యాడన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగానే కాకుండా స్వచ్ఛందంగా కూడా కోట్లాది రూపాయలతో గ్రామాల్లో సీసీ రోడ్లులు, ఆలయాల నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రజల కష్టాలు తనకు తెలుసునని, ప్రజలకు ఏం చేయాలో తెలిసిన నాయకుడినని, మీరు ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిచి మళ్లీ మీకందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. గతంలో కాంగ్రెస్ వాళ్లు మన ప్రాంతానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి వస్తున్నారన్నారు. ప్రజలంతా ఓట్ల రూపంలో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కబ్జాలు చేసే కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, ఎంపీటీసీ తటాకం నారాయణశర్మ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ మోర విమలనాగరాజు, బీఆర్ఎస్ నేతలు బి.రమేశ్‌గుప్త, ఎం. జంగయ్యయాదవ్, రామిడి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 60 ఏండ్లలో చేయని అభివృద్ధి.. 10 ఏండ్లలో చేశాం

- కాంగ్రెస్, జన సేన గారడి మాటలు నమ్మొద్దు
- కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్ షోలో ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : కాంగ్రెస్, జనసేన పార్టీల గారడి మాటలు నమ్మొద్దని.. 60 ఏండ్లలో చేయలేని పనులను పదేండ్లలో చేసి చూపించిన బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ డివిజన్‌లోని టి-అంజయ్యనగర్, ప్రగతినగర్, ఆంజనేయనగర్, హబీబ్‌నగర్, కైత్లాపూర్, సేవాలాల్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 15వ ఫేజ్, కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లలో కార్పొరేటర్ శిరీషాబాబురావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.2వేల పింఛన్ ఇస్తున్నారా.? 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారా..? అని అన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాల కోసం మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదేండ్ల కాలంలో కూకట్‌పల్లి ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందని, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లతో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పాటు రిజర్వాయర్లు నిర్మించి తాగునీటి సమస్యను తీర్చామని తెలిపారు. కాలనీలు, బస్తీలలోని ఖాళీ స్థలాలన్నింటినీ పార్కులుగా, క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేశానని.. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తూ రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. రంగధాముని చెరువు, ముళ్లకత్వ చెరువులను ఆహ్లాదకరంగా సుందరీకరించినట్లు తెలిపారు. మరోమారు ఆశీర్వదిస్తే కూకట్‌పల్లిని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికే మా మద్దతు

### ఏకగ్రీవ తీర్మానం చేసిన వీరశైవ సమాజం

చర్లపల్లి, నవంబర్ 24 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, ఈసీఐఎల్ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరుకాగా.. వీరశైవ సమాజం ఆయనకు మద్దతు ప్రకటించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీరశైవ లింగాయత్, లింగబలిజలను సీఎం కేసీఆర్ బీసీ-డీగా గుర్తించి ఓబీసీ రిజర్వేషన్ కోసం పార్లమెంట్‌కు పంపించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని వీరశైవ లింగాయత్, లింగబలిజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే 40కోట్ల నిధులు సీఎం కేసీఆర్ కేటాయించడంతో పాటు వంద పడకల వైద్యశాల, డిగ్రీ, జూనియర్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, లింగబలిజల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దేశాయి బండెగౌడ, బాల్‌రాజు, సభ్యులు యావపురం రవి, విశ్వనాథం, గంగా ఈశ్వరయ్యలతో పాటు వీరశైవ సమాజం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఏకగ్రీవ తీర్మాన ప్రతిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డికి అందజేస్తున్న వీరశైవ సమాజం ప్రతినిధులు

### ఒక్క చాన్స్ ఇవ్వండి..

## అక్రమాలు, దౌర్జన్యాలను అడ్డుకుంటాం

### మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 24 : ఒక్కసారి చాన్స్ ఇవ్వండి.. మల్కాజిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలను అరికట్టి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తామని తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కేసీఆర్ రోడ్ షోతో ఓటర్లలో ఉత్తేజం వచ్చిందని, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోడానికి సిద్ధపడ్డారని అన్నారు. ఇప్పటికే కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నేతలకు బెదిరిపులు వస్తున్నాయని, ఎవరూ బయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీ, క్రిస్టిమన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం సీఎం కేసీఆర్ ఆర్థిక సహాయం అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సునీతరాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, మురుగేశ్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్ గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు నవీన్, చిన్నయాదవ్, నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి